teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 107 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 25 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మరో షాకింగ్ నిర్ణయం

## యూఎస్ఏ క్రికెట్ బోర్డు సభ్యత్వాన్ని ఐసీసీ సస్పెండ్

International Cricket Council | USA CRICKET


07



తెలుగు రాష్ట్రాలకు

# వాయుగుండం ముప్పు

రాబోయే వారం రోజులు భారీ వర్షాలు



**సెప్టెంబర్ 26న వాయుగుండంగా బలపడే అవకాశం**

**తీరం వెంబడి బలమైన ఈదురు గాలుల హెచ్చరిక**

**సెప్టెంబర్ 26, 27 తేదీల్లో పలు జిల్లాలకు వర్ష సూచన**

తెలుగు రాష్ట్రాలను వరస వర్షాలు విడవకుండా కురుస్తున్నాయి. గ్యాప్‌ల వారీగా విరుచుకుపడుతున్న వర్షాలు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా వాతావరణ శాఖ ప్రకారం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా వాయుగుండం ముప్పు ముంచుకొస్తుందని హెచ్చరించింది.



05

## కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై కేటీఆర్ ఫైర్

- కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయి
- డాక్టర్ దంపతులు బీఆర్ఎస్ లో చేరిక
- మోడీ, రేవంత్ రెడ్డిని నిలదీసిన కేటీఆర్
- తెలంగాణను కాపాడండి
- యువతకు కేటీఆర్ పిలుపు



04

## చిత్రానికి తెలంగాణ హైకోర్టు భారీ షాక్

టికెట్ల రేట్ల పెంపు
ప్రభుత్వం ఉత్తర్వులు సస్పెండ్

# ఈసారి దసరాకు కిక్కు లేదా..?

## అక్టోబర్ 2న డ్రై డే తప్పదా..? మందుబాబులకు చేదువార్త





- దసరా.. గాంధీ జయంతి ఒకే రోజు
- మద్యం, మాంసం లభిస్తాయా..?
- మద్యం, మాంసం దుకాణాలపై అధికారుల మల్లగుల్లాలు
- గతేడాది దసరాకు ప్రభుత్వానికి భారీగా ఆదాయం
- ముందుగానే కొనుగోలు చేసుకోవాలని సూచన

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లోని మందుబాబులకు ఇది ఒక చేదువార్త. సాధారణంగా రెండు తెలుగు రాష్ట్రాలలో దసరా అంటే ఓ కిక్కు. ఏ పండుగకు లేనంతగా దసరా పండుగకు జోష్ ఉంటుంది. దసరా రోజు చుక్కాముక్కా ఉండాల్సిందే. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా మద్యం ఏరులై

మిగతా 2 లో





42% బీసీ రిజర్వేషన్లపై పోరుకు

# కారు పార్టీ సిద్ధం

**బీసీ రిజర్వేషన్లపై మాజీ మంత్రులు ఆరోపణలు**

**కాంగ్రెస్ పార్టీ విశ్వాస ఘాతుకానికి పాల్పడుతోంది**

- బీసీ రిజర్వేషన్లు అమలులో ప్రభుత్వం విఫలం: మధుసూదనాచారి
- కేంద్రం రాష్ట్రాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత లేదు: శ్రీనివాస్ గౌడ్
- జీవో ఇవ్వకుండానే కోర్టుకు వెళ్ళడం కుట్రే : గంగుల కమలాకర్
- మాట తప్పితే తీవ్ర పరిణామాలు తప్పవు : హెచ్చరించిన బీఆర్ఎస్

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీ రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ అంశంలో కాంగ్రెస్

మిగతా 2 లో




బీఎస్ఎన్ఎల్ నుండి సరికొత్త

## ట్రిపుల్ ప్లే సేవలు ప్రారంభం

- కేవలం రూ. 399కే ఫైబర్ టు ది హోమ్, వాయిస్, ఐపీటీవీలు
- అత్యంత తక్కువ ధరలో హై-స్పీడ్ ఇంటర్నెట్
- బీఎస్ఎన్ఎల్ కొత్త ప్లాన్‌ను ప్రశంసించిన ఎండీ కొల్ల కిషోర్

02






తెలంగాణ ఆర్టీసీలో

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

- ఉత్పాదకత, సేవలు మెరుగుపరచడమే లక్ష్యం
- ప్రత్యేక టీమ్ ఏర్పాటు, సిబ్బంది ఆరోగ్య పర్యవేక్షణ
- ఏఐతో ఆటోమెటిక్ షెడ్యూలింగ్ కు ప్రణాళికలు

02



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల

## పిటిషన్ కొట్టివేత

- ప్రభుత్వానికి ఊరటనిచ్చిన హైకోర్టు నిర్ణయం
- పేపర్ కథనాలపై హైకోర్టు ఆగ్రహం
- పిటిషన్ వేయడం సరికాదని న్యాయమూర్తి వ్యాఖ్య


02



కృష్ణా జలాలపై

## కాంగ్రెస్ డ్రామా

- నీటి వాటాపై కాంగ్రెస్‌ది పూటకో మాట - గడియకో లెక్క
- కృష్ణా జలాల్లో తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెసే
- సమ్మక్క సాగర్‌పై కాంగ్రెస్ డబ్బా ప్రచారం : హరీశ్ రావు
- ఆల్మట్టి ఎత్తు పెంపుపై రేవంత్ రెడ్డి మౌనంపై విమర్శలు
- నీటి హక్కులను కాపాడలేని సీఎం చరిత్ర హీనుడవుతాడు



05



ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో

## కీలక పరిణామం

- అధికారులపై చర్యలకు విజిలెన్స్ సిఫార్సు
- కేటీఆర్ పై ప్రాసిక్యూషన్ అనుమతి ఇంకా పెండింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అధికారులపై

మిగతా 2 లో

మోడీ అధ్యక్షతన కేంద్ర

## కేబినెట్ సమావేశం

₹2,028.57 కోట్ల ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్‌కు ఆమోదం

.. వివరాలు 2లో



టీజీపీఎస్సీకి హైకోర్టులో

## భారీ ఊరట

- పేపర్లను మళ్లీ దిద్దాలన్న తీర్పును సస్పెండ్ చేసిన డివిజన్ బెంచ్
- నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలి
- రిక్రూట్‌మెంట్ బోర్డుకు హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం


హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 మెయిన్స్ విషయంలో టీజీపీఎస్సీకి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ర్యాంకులను రద్దు చేస్తూ మెయిన్స్

మిగతా 2 లో


బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ పై

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై దాడులు
- దేశవ్యాప్తంగా సీఐడీ ఆపరేషన్
- మూడు రాష్ట్రాల్లో ఆరు ప్రాంతాల్లో సోదాలు
- ఎనిమిది మంది అరెస్ట్



# తెలుగు రాష్ట్రాలకు వాయుగుండం ముప్పు



తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాలను వరస వర్షాలు విడవకుండా కురుస్తున్నాయి. గ్యాప్‌ల వారీగా విరుచుకుపడుతున్న వర్షాలు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా వాతావరణ శాఖ ప్రకారం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా వాయుగుండం ముప్పు ముంచుకొస్తుందని హెచ్చరించింది.

రేపు, 26న, బంగాళాఖాతంలో ఏర్పడే ఈ వాయుగుండం బలపడుతూ 27న దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. 26 నుంచి 29 వరకు రాష్ట్రంలో చాలా తక్కువగా ఉండకపోయే అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కోస్తా తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని కూడా హెచ్చరిస్తోంది.తెలంగాణలోనూ ఈ వాయుగుండం ప్రభావం చూపనుంది. ప్రధానంగా 26, 27 తేదీల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. 26న రాష్ట్రంలోని 18 జిల్లాల్లో పలుచోట్ల 10 నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదవుతుందనే సూచన ఉంది. 27న ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. వర్షాలు కారణంగా బలమైన గాలి, నీటి ప్రవాహం, తూర్పు-ఉత్తర కొరతలు, రోడ్డు మార్గాలు తాత్కాలికంగా మూసివేయడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, పలు ప్రాంతాల్లో పొరుగువారితో సహకరించి, రవాణా, భద్రతా సమస్యలకు సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం



మొదటి పేజీ తరువాయి

చర్యలకు విజిలెన్స్ సిఫార్సు చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, అప్పట్లో హెచ్ఎండీఏ కమిషనర్ గా కొనసాగిన అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై చర్యలకు విజిలెన్స్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అరవింద్ రెడ్డి, బీఎల్ఎన్ రెడ్డిలు కీలకంగా ఉన్నారు. ఈ-ఫార్ములా కార్ రేస్ కేసులో క్విడ్ ప్రో కో జరిగిందని తేల్చిన ఏసీబీ ఈ కేసులో ప్రాసిక్యూషన్ కు అనుమతి ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వానికి నివేదిక పంపించింది. ఈ నివేదికను ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ పరిశీలనకు పంపించింది. ఈ నివేదికను పరిశీలించిన విజిలెన్స్ కమిషన్ అధికారులపై చర్యలకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారులపై చర్యలకు సిఫార్సు చేసింది.

**కేటీఆర్ పై గవర్నర్ వద్ద పెండింగ్:**

మరోవైపు మాజీ మంత్రి కేటీఆర్ పై ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ సమర్పించిన నివేదికను సీఎస్ గవర్నర్ కు పంపించారు. దీనిపై ఇప్పటి వరకు గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తాజా పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విషయంలో గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారు అనేది ఉత్కంఠగా మారింది. కాగా బీఆర్ఎస్ హయాంలో 2023లో హైదరాబాద్ లో నిర్వహించిన ఫార్ములా -ఈ కార్ రేస్ కోసం విదేశీ సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా సొమ్ము చెల్లించారని తద్వారా ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందన్న ఆరోపణలపై ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది.

# టీజీపీఎస్సీకి హైకోర్టులో భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి

పేపర్లను మళ్లీ దిద్దాలన్న సింగిల్ బెంచ్ తీర్పును బుధవారం డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట ఇస్తూ నియామకాలు జరుపుకోవచ్చని అయితే ఆ నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని రిక్రూట్‌మెంట్ బోర్డుకు తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై తదుపరి విచారణను వచ్చే నెలకి వాయిదా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయన్న అభ్యంతరాల నడుమ దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు ఆ ర్యాంకులను రద్దు చేస్తూ ఈ నెల 9వ తేదీన సంచలన తీర్పు ఇచ్చింది. తిరిగి రీవాల్యూయేషన్ నిర్వహించాలని, కుదరకుంటే రీ ఎగ్జామ్ కండక్ట్ చేయాలంటూ రిక్రూట్‌మెంట్ బోర్డుకు 8 నెలల గడువు విధించింది. ఈ తీర్పుతో ర్యాంకర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా మరోవైపు టీజీపీఎస్సీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ రిట్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ తీర్పును అసంబద్ధంగా అడ్వొకేట్ జనరల్ వాదించారు. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నిర్వహించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పారదర్శకంగా పరీక్ష నిర్వహించింది. గ్రూప్-1 నిర్వహణ రూల్స్‌లో రీవాల్యూయేషన్ అనేది లేదు. కేవలం రీకౌంటింగ్ మాత్రమే ఉంది. కాబట్టి ఈ తీర్పు సహేతుకం కాదు అని డివిజన్ బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ నియమకాలు జరుపుకోవచ్చని క్లియరెన్స్ ఇచ్చింది.

# తెలంగాణ ఆర్టీసీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్




హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం నడుస్తోంది. అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్న ఏఐని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినియోగంలోకి తీసుకువచ్చింది. తమ ఉత్పాదకత పెంపు, సిబ్బంది పనితీరు, ఆరోగ్య స్థితి పర్యవేక్షణ, ఖర్చుల తగ్గింపు, రద్దీకి అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుతో పాటు సేవలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడమే ప్రధాన ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీజీఆర్టీసీ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ఏఐ ప్రాజెక్టు అమలుకు హన్స ఈక్విటీ పార్టనర్స్ ఎల్ఎల్పీ అనే సంస్థ టీజీ ఆర్టీసీకి తోడ్పాటు అందిస్తున్నదని, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహాలను అందించి, అన్ని డిపోల్లో సులభంగా అమలు జరిగేలా ఆ సంస్థ సహకరిస్తోందని ఆర్టీసీ పేర్కొంది.

**ప్రత్యేక టీమ్ ఏర్పాటు:**

సంస్థలో ఏఐ వినియోగం కోసం యాజమాన్యం ఇప్పటికే ఒక ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసింది. సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి ఆ టీమ్‌లో ప్రాధాన్యం కల్పించి వారికి హన్స ఈక్విటీ పార్ట్ నర్స్ తో శిక్షణ ఇస్తోంది. ఏఐ ప్రాజెక్టులో భాగంగా మొదటగా 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని పర్యవేక్షిస్తున్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల ఆధారంగా ఆరోగ్య పరిస్థితిని ఏఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో అంచనా వేస్తున్నారు. మొదట పైలట్ ప్రాజెక్ట్‌గా ఆరు డిపోల్లో అమలు చేయగా మంచి ఫలితాలు రాగా ప్రస్తుతం అన్ని డిపోల్లోనూ ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నారు.

**ఏఐతో షెడ్యూలింగ్:**


సంస్థ కార్యకలాపాల్లో విస్తృతంగా ఏఐ వినియోగించుకోవాలని భావిస్తున్న ఆర్టీసీ త్వరలోనే ఏఐ ద్వారా ఆటోమెటిక్ షెడ్యూలింగ్ కోసం సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాగే రోజు, తిథి, పండుగలు, వారల్లో ఏఐ సహకారంతో ప్రయాణికుల రద్దీని అంచనా వేసి ఆ మేరకు బస్సులను సంస్థ ఏర్పాటు చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఆర్టీసీలో ఏఐ ప్రాజెక్టుకు అమలు తీరుపై ఇటీవలే సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంస్థ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా తమ పనితీరు మెరుగుపరచుకోవడానికి ఏఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ఉన్నతాధికారులను అభినందించారు. ఈ ఏఐ ప్రాజెక్ట్ అమలుకు సమష్టిగా పనిచేసి సంస్థ మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని సూచించారు.

# మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం ప్రారంభం



న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): భారత ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం ప్రారంభం అయింది. ఢిల్లీలోని పార్లమెంట్ భవన్ లో జరుగుతున్న ఈ సమావేశానికి కీలక కేంద్ర మంత్రులు హాజరయ్యారు. అలాగే ఈ కేబినెట్ సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 11.72 లక్షల రైల్వే ఉద్యోగులకు 78 రోజుల వేతనానికి సమానమైన ₹2,028.57 కోట్ల ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్ మంజూరుకు ఆమోదం తెలిపారు. ఈ బోనస్‌ను దసరా, దుర్గాపూజా పండుగలకు ముందు ఉద్యోగులకు అందజేయాలని నిర్ణయించారు. అలాగే, రాష్ట్రాల అభ్యర్థనల మేరకు దేశంలోని మెడికల్ కళాశాలలో పీజీ సీట్ల సంఖ్యను పెంచే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ నిర్ణయాలు రైల్వే ఉద్యోగుల ప్రోత్సాహానికి, మెడికల్ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన మార్పులను సూచిస్తున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ పై "తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం"




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసుల విషయంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సైబరాబాద్ హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని నమోదైన బెట్టింగ్ యాప్స్ కేసులన్నీ సీఐడీ అధినంలోకి వెళ్లాయి. అయితే, విచారణలో భాగంగా బెట్టింగ్ యాప్స్ నిర్వాహకుల్లో చాలామంది ఇతర రాష్ట్రాల వారు ఉన్నట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే బుధవారం సీఐడీ అధికారులు మొత్తం మూడు రాష్ట్రాల్లో (రాజస్థాన్, గుజరాత్, పంజాబ్)లలో ఆరు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఆరు బెట్టింగ్ యాప్స్ ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 8 మందిని నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో తాజ్ 0077, Fairplay.live, Andhra365, Vlbook, Telugu365, Yes365 బెట్టింగ్స్ యాప్స్ సంస్థల నిర్వాహకులు ఉన్నారు. ఇప్పటి వరకు ఆ బెట్టింగ్స్ యాప్‌ల ద్వారా బాధితులు పెద్ద మొత్తంలో డబ్బు కోల్పోయారని సీఐడీ విచారణలో బట్టబయలైంది. ఈ దాడుల్లో పలు హార్డ్‌వేర్ పరికరాలు, భారీ ఎత్తున డేటా అధికారులు రికవరీ చేశారు. అదేవిధంగా ఇతర బెట్టింగ్స్ యాప్స్‌కు సంబధించి విదేశాల్లో ఉండే ప్రధాన నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని సీఐడీ ఏడీజీపీ చారుసిన్హా వెల్లడించారు.

# ఈసారి దసరాకు కిక్కు లేదా..?



మొదటి పేజీ తరువాయి

పారుతుంది. మందుతో పాటు మాంసం కూడా తప్పనిసరి మరి. కానీ ఈ సారి దసరాకు చుక్కా ముక్కపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఏడాది దసరా పండుగ, గాంధీ జయంతి ఒకే రోజు వచ్చాయి. ఈ క్రమంలోనే మద్యం, మాంసం విక్రయాలపై చర్చ నడుస్తోంది. అయితే సాధారణంగా గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలు మూసివేస్తారు. అంటే గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా డ్రై డే పాటించడం ఆనవాయితీ. అయితే దసరా రోజున చాలా మందికి సుక్కా ముక్కా లేకపోతే ముద్ద దిగదు. అందుకోసం అక్టోబర్ 2న మద్యం, మాంసం విక్రయాలపై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాలను మూసివేయాలా లేదా మినహాయింపు ఇవ్వాలా అనే దానిపై అధికారులు చర్చోపచర్చలు జరుపుతున్నారు. ఒకవేళ దసరా పండుగను సుక్కాముక్కాతో జరుపుకోవాలనుకునేవారు, అలాగే సాధారణంగా మద్యం సేవించేవారు ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం షాపులతో పాటు, బార్‌లు, పబ్‌లు కూడా మూసివేయబడతాయి. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తారు. అందువల్ల, దసరా రోజు మద్యం సేవించాలనుకునేవారు తమ అవసరాలకు తగ్గట్లుగా ముందుగానే కొనుగోలు చేసుకోవడం మంచిది.

**గతేడాది దసరాకు కిక్కే కిక్కు**

గతేడాది దసరా పండుగకు తెలంగాణ రాష్ట్ర ఖజానాకు రూ.1285 కోట్లు వచ్చి చేరాయి. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని గతేడాది అక్టోబర్ 1 నుంచి 14 వరకు .. 11 రోజుల్లో ఎక్సైజ్ శాఖకు డబ్బుల వర్షం కురిసింది. ఏకంగా రూ.1285.16 కోట్లు వచ్చాయి. ఈ ఏడాది అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం షాపులను మూసివేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలా జరిగితే రాష్ట్ర ఖజానాకు కూడా గండి పడే అవకాశం లేదు.

# 42% బీసీ రిజర్వేషన్లపై పోరుకు "కారు" పార్టీ సిద్ధం

పార్టీ విశ్వాస ఘాతుకానికి పాల్పడుతోందని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడుతూ.. బీసీలకు ఉన్న 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ, వాటిని ప్రభుత్వం నీరుగారుస్తోందని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కుల గణన జరగలేదని, బీసీ బిల్లు గురించి మాట్లాడడానికి ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళినా దీనిపై మాట్లాడలేదని ఆయన విమర్శించారు. ఒకవేళ తమ మనసు గాయపడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జీవో ఇవ్వకముందే కొందరు కోర్టుకు వెళ్ళడంపై ప్రశ్నించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేదని, రాష్ట్రంలో బీసీలకు మంత్రి పదవులు కూడా కేటాయించలేదని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమైందని, కేవలం కేసీఆర్ నాయకత్వంలోనే బీఆర్ఎస్ బీసీల తరపున పోరాడుతుందని స్పష్టం చేశారు. అలాగే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 42% జీవో ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామని చెబుతూ, గత 22 నెలల్లో ఆ జీవో ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. జీవో ఇవ్వకుండానే కొందరు కోర్టుకు వెళ్ళడం కాంగ్రెస్ కుట్ర అని ఆరోపించారు. అఖిలపక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అనే పులిపై స్వారీ చేస్తోందని తాము ముందే చెప్పామని, మాట తప్పితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

# బీఎస్ఎన్ఎల్ నుండి సరికొత్త ట్రిపుల్ ప్లే సేవలు ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): భారతీయ సంతాన సంస్థ నెట్‌వర్క్ లిమిటెడ్ (BSNL) తెలంగాణ సర్కిల్ నాంపల్లిలో తమ కొత్త ఫైబర్ టు ది హోం ట్రిపుల్ ప్లే సేవలను ప్రారంభించింది. BSNL తెలంగాణ సర్కిల్ CGM రత్నకుమార్ ఈ కొత్త ఆఫర్‌లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ ట్రిపుల్ ప్లే సేవల్లో హై-స్పీడ్ ఇంటర్నెట్, వాయిస్ కాల్స్, మరియు IPTV సేవలు ఉన్నాయి. 399 రూపాయల ప్యాకేజీలో 47 పెయిడ్ చానెల్స్, 399 ఫ్రీ-టు-ఎయిర్ చానెల్స్ మరియు 9 OTT చానెల్స్ అందుబాటులో ఉన్నాయి. BSNL తమ సేవలు దేశంలోనే అత్యంత తక్కువ ధరలో అనేక సౌకర్యాలను అందిస్తున్నాయని తెలిపింది. స్మార్ట్ ప్లే MD కొల్ల కిషోర్ BSNL యొక్క ఈ కొత్త ప్లాన్‌ను ప్రశంసించారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయించడం సరికాదంటూ దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఏదైనా ఆర్డర్ ఇచ్చిందా? ఏ ఆధారంగా ఈ పిటిషన్ వేశారని హైకోర్టు సీరియస్ అయింది. పిటిషన్‌పై బుధవారం జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టగా పిటిషనర్‌పై న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ పేపర్లలో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్లు వేయడం ఏంటని మండిపడ్డారు. మీడియా వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదని పిటిషనర్ కు చురకలు అంటించారు.

**ప్రభుత్వానికి ఊరట:**

బీసీ రిజర్వేషన్లను కేటాయించాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు రిజర్వేషన్ల ఖరారుపై తుది కసరత్తు చేస్తోంది. బుధవారం రిజర్వేషన్లు ఫైనల్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటువంటి తరుణంలో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనే చర్చ అధికార, రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపింది. కానీ హైకోర్టు ఈ పిటిషన్ ను కొట్టివేయడంతో బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ముందడుగు వేసేందుకు ఈ నిర్ణయం ఊరటగా మారిందనే చర్చ జరుగుతోంది.

## నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



హన్మకొండ, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా హసన్పర్తి మండలం పరిధిలోని మడిపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం జరుపుకుంటున్న నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు భవన నిర్మాణ నాణ్యతను సమగ్రంగా తనిఖీ చేసి, పనులు గరిష్ట నాణ్యతతో పూర్తి చేయడం కోసం పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం అదే గ్రామానికి పంట పొలాల కోసం బావి తవ్విస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి గాయపడిన బుర్ర సుధాకర్ ని నేడు వారి నివాసంలో వెళ్లి పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆయన కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, సుధాకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మండల నాయకులు మాట్లా విష్ణు, రామంచ ఐలయ్య, దయాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహానికి ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు



హనుమకొండ, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అమ్మవారి కండువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా హసన్పర్తి మండల పరిధిలోని కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ 5 మంది లబ్ధిదారులకు 5లక్షల 580 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే నాగరాజు గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి సుమారు 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసామని త్వరలోనే పనులు పూర్తి చేయించి ఆలయాన్ని సుందరీకరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుమార్, వట్టే శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, చంటిరెడ్డి, రామంచ ఐలయ్య, దయాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

సూర్యాపేట, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్దిదారులు 1వ వార్డు మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మసైదులుతో కలిసి నిర్మాణ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమిపూజ చేశారు.

**సూర్యాపేట పట్టణంలోని 1వ వార్డులో**

1) చీమకండ్ల దీనమ్మ భర్త కాశయ్య గారి లబ్దిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సకాలంలో ఇల్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, చివ్వేంల మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కరీం, మాజీ కౌన్సిలర్ వర్దెలీ శ్రీహరి, యువజన నాయకుడు శివమణి తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్



గోవిందరావుపేట, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): గోవిందరావుపేట గ్రామానికి చెందిన టీవీ9 రిపోర్టర్ రఘువీర్ కూతురు పూజ& ఈశ్వర్ ల కుమార్తెకు అన్నప్రాసన సందర్భంగా ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మాజీ ఎంపీటీసీ నాగలక్ష్మి, అనిల్, యూత్ నాయకులు బండమిది అశోక్, మేడిపల్లి సురక్షిత్, సతీష్ రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని పౌర సరఫరాలు, డీఆర్డీఏ, వ్యవసాయ, తదితర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వానాకాలం (ఖరీఫ్ సీజన్) 2025-26 లో ధాన్యం కొనుగోలు, ఏర్పాట్లను సిద్ధం చేయడంపై వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్స్ తో సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పచ్చిగా ఉన్న వరి పొలం హార్వెస్టరులు కోయకుండా అగ్రికల్చర్ అధికారులు చూసుకోవాలని అన్నారు. పొలం బాగా ఉన్నప్పుడు వరి కోత ప్రారంభించేవిధంగా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టార్పాలిన్లు, వెయింగ్ మిషన్లు, మాయిశ్చర్ మిషన్లు, టెంట్, వాటర్, తదితర ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ మొదటి వారంలో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 5నాటికల్లా అన్నీ ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయే అన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం తరలింపు విషయంలో రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని భద్రపరిచేందుకు గోదాంలు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తూకాలకు సంబంధించి సామగ్రిని తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీ లు నిర్వహించి ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. సంబంధిత శాఖలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీ గా సాగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి మహేందర్, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎంవీఐ వేణుగోపాల్, ఎఫ్. సీ. ఐ. మేనేజర్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, మార్కెటింగ్ అధికారి సురేఖ, తూనికలు, కొలతలు, వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి



వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): 2025-26 వానాకాలం సీజన్లో రైతులు పండించిన వరిధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీక్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పు డు ఓ.పి.ఎం.ఎస్లో నమోదు చేయాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు జరగకుండా, జాగ్రత్త పడాలన్నారు. శుభ్రపరచిన ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావు గా కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, డీఎస్ వో కిష్టయ్య, పౌర సంబంధాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా కో-ఆపరేటివ్ నీరజ, ఏ డి ఏ దామోదర రెడ్డి, ఐకెపి, సహకార శాఖల సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ని మర్యాద పూర్వకంగా కలిసిన బీఎస్ఎస్ నాయకులు

శాయంపేట సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా శాయంపేట మండలంకి ఇటీవల కొత్తగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ ఆర్ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన బహుజన సంక్షేమ సంఘం బీఎస్ఎస్, బహుజన స్టూడెంట్ యూనియన్ బీఎస్యు సంఘాల నాయకులు. ఈ సందర్భంగా బీఎస్ఎస్, బీఎస్యు సంఘాల నాయకులు మాట్లాడుతూ మండల అభివృద్ధి, సామాజిక న్యాయం, బహుజన సంక్షేమం దిశగా పారదర్శకంగా పని చేస్తారని, అంతేకాకుండా స్థానిక మండల ప్రజల సమస్యలను ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటారని మేము ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారపెల్లి క్రాంతికుమార్ బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్, శాయంపేట మండల అధ్యక్షులు మారపెల్లి సుధాకర్ (డాన్) తదితరులు పాల్గొన్నారు.




## జేఎన్టీయూ హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో బతకమ్మ ఉత్సవాలు



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): బుధవారం మహబూబాబాద్ లోని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతకమ్మ ఉత్సవాలను ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటిసారిగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బతుకమ్మ పండుగను కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ

## ఘనంగా బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని, జిల్లాలో ఘనంగా బతుకమ్మ పండుగ నిర్వహించడం కోసం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లాలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 21 నుండి 30 వరకు తెలంగాణ ఆడపడుచుల పండగ బతుకమ్మ వేడుకలు అధికారికంగా నిర్వహించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని, బతుకమ్మ ఆడే ప్రదేశాలు చెరువులు కుంటలు దేవాలయాలు తదితర ప్రదేశాలలో ప్రభుత్వం సూచించిన ప్రకారం విద్యుత్ కాంతులతో సకల ఏర్పాట్లను చేయాలని సంబంధిత మున్సిపల్, పంచాయతీరాజ్, అన్ని విభాగాల సిబ్బందిని ఆయన ఆదేశించారు. దుర్గామాత విగ్రహాల నిమజ్జనం కోసం సూచించిన ప్రదేశాలలో క్రేన్స్ లైటింగ్ శానిటేషన్ రక్షణ (బందోబస్తు) ఏర్పాటు చేయాలని, మహిళలకు వేడుకలకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, స్త్రీ శిశు సంక్షేమ, మహిళా భద్రత, సఖి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మెప్మా, స్వయం సహాయక బృందాలు, వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ తదితర విభాగాల సంక్షేమ పథకాలు అమలు ప్రదర్శన ద్వారా బతుకమ్మ ఆటలు ఘనంగా నిర్వహించాలని సంబంధిత విభాగాలను ఆయన ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు తదితరులకు ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని, క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని ప్రతి ఒక్కరినీ, స్వచ్ఛంద సంస్థలను అన్ని వర్గాల వారిని ఈ వేడుకలలో భాగస్వామ్యులను చేయాలన్నారు. కలెక్టరేట్లోని అన్ని విభాగాల వారు పక్కా ప్రణాళికతో బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలని సూచించారు, జిల్లాలోని తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులచే ఇతర కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి తిరుపతిరావు, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న, డిపిఓ హరిప్రసాద్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, అని విభాగాల జిల్లా అధికారులు, సెక్షన్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

## మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇందిరా మహిళా డైరీ

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 15 వ డివిజన్ పరిధి మొగిలిచెర్ల లోని మహాలక్ష్మి గార్డెన్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కు చెందిన ఝాన్సీ రాణి పట్టణ పరస్పర సహాయక సహకార సమాఖ్య లిమిటెడ్ వారు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. అంతకుముందు బతుకమ్మ, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. 15,16,17 మూడు డివిజన్ ల పరిధిలో స్వయం ఉపాధికి అవకాశాలు ఇవ్వాలని సంకల్పించడం సంతోషదాయకం అని అన్నారు. మహిళా సంఘాల ఏర్పాటు అనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలోనే ఏర్పడినదని, అప్పటి నుండి మహిళా సంఘాలు ఆర్థిక రంగంలోనే కాకుండా సామాజిక రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తెచ్చాయి అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి దామెరలో పరకాల ఇందిరా మహిళా డైరీనీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజంలో వ్యాపిస్తున్న అనేక రకాల సామాజిక రుగ్మతలను రూపుమాపడంలో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ స్థితిగతులను మార్చే శక్తి మహిళా సంఘాలదేనని చెప్పడం అతిశయోక్తి కాదు అని, ప్రజా ప్రభుత్వ లక్ష్యం కోట్లాది మహిళలను ఆర్థికంగా బలపరిచి, వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం అన్నారు. సమాజంలో సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి మహిళా సంఘాలు ఎంతగానో దోహదం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య టి ఎం సి రమేష్ సి ఓ రజిత,సమాఖ్య అధ్యక్షురాలు మమత,తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ



ములుగు జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ బతుకమ్మ సంబరాల నేపథ్యంలో రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, ఈ పండుగలో సమాజంలోని అన్ని వర్గాల మహిళలు ఒక్కటిగా కలసి జరుపుకోవడం ప్రత్యేకత అని అన్నారు. ములుగు జిల్లాలో సెప్టెంబర్ 27వ తేదీన సాయంత్రం 3.00 గంటలకు ములుగు కలెక్టరేట్ లో జరగబోయే బతుకమ్మ సంబరాలలో మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు మరియు ప్రజలందరూ విశేషంగా పాల్గొని పండుగ వైభవాన్ని మరింతగా పెంచాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సంపత్ రావు (అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు) మాట్లాడుతూ ప్రతి మహిళా ఉద్యోగి ఈ బతుకమ్మ సంబరాలలో తప్పనిసరిగా పాల్గొనాలనీ తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించే

ఈ పండుగలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని, బతుకమ్మను ఉత్సాహభరితంగా జరుపుకోవడానికి జిల్లా సంఘం తరపున అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలు కే. శిరీష ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబరాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కందుల జీవన్ కుమార్ ఉపాధ్యక్షురాలు కే. శిరీష, జిల్లా నాయకులు ఆర్. రామకృష్ణ, రఫిక్, శైలజ, నాగశ్రీ, భగవత్ గీత, అనంతలక్ష్మి, కమరున్నిసా బేగం, రమాదేవి, కావ్య తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిగా శ్రీనివాస రావు



మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఎస్సి కార్పొరేషన్, కార్యనిర్వాహక సంచాలకులు (ఈడి) గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీనివాసరావు అదనంగా మహబూబాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిగా నేడు (DSCDO) బాధ్యతలు స్వీకరించారు. గతములో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి (FAC) గా, జిల్లా యువజన మరియు (క్రీడల అధికారి (FAC) గా, మరియు మునిసిపల్ కమిషనర్, డోర్నకల్ (FAC) గా మరియు వివిధ హోదాలలో విధులు నిర్వహించారు.

# దుర్గమాత ఆలయాలను సందర్శించి మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

## శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత





భూపాలపల్లి, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జవహర్ నగర్ కాలనీలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు వేంచేసి ఉన్న శ్రీ దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఛైర్పర్సన్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉగ్యోగి వెలంగదుల శంకరయ్య సుజాత దుర్గా అమ్మవారికి చేయించిన మకర తోరణంను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి దంపతుల చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకుల వారికి అందచేయడం జరిగింది. అదే విధంగా భూపాలపల్లి మంజూరునగర్లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి అభిషేకం, అర్చన మరియు చండీ పారాయణం నిర్వహించారు.

# స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి సెప్టెంబర్ 25 ఆస్పత్రులలో నిర్వహించే స్కానింగ్ సెంటర్లు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్ లతో పాటు ఇప్పటికే ఉన్న స్కానింగ్ సెంటర్లకు అనుమతి గురించి అడ్వైజర్ కమిటీ ముందు ఉంచామన్నారు ఆరోగ్యశాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగినది అని తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగరాజు మాట్లాడుతూ లింగ నిర్ధార పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం వీరికి కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్నటువంటి మండలాలు ఒడితల, రేగొండ, కాటారం, చెల్పూర్, మహా ముత్తారం ఆజాంనగర్, నందు విడుదలవారీగా ఆశలకు ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించి డాక్యుమెంట్ ఫిల్మ్ ద్వారా మోటివేట్ చేసే విధంగా ప్లాన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ కవిత గైనకాలజిస్ట్, డాక్టర్ అనీషా గైనకాలజిస్ డాక్టర్ సుధాకర్ పీడియాట్రిషన్, ప్రసాద్ సోషల్ వర్కర్, శ్రీదేవి డెమో, శౌరిల్లమ్మ డిపిహెచ్ఎన్ఓ మొదలగు వారు పాల్గొన్నారు

# చిత్రానికి తెలంగాణ హైకోర్టు భారీ షాక్

**టికెట్ల రేట్ల పెంపు ప్రభుత్వం ఉత్తర్వులు సస్పెండ్**




హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో వస్తోన్న ఓజీ చిత్రానికి తెలంగాణ హైకోర్టు భారీ షాకిచ్చింది. బెనిఫిట్ షో, టికెట్ల రేట్ల పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. అయితే మరికొన్ని గంటల్లో సినిమా విడుదల ఉండగా ఈ సమయంలో హైకోర్టు అనూహ్య షాక్ ఇవ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సుజిత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించగా, తమన్ సంగీతం అందించారు. శ్రియారెడ్డి, ప్రకాశ్ రాజ్, అర్జున్ దాస్, బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ కీలక పాత్రల్లో నటించారు.

# బతుకమ్మ ఉత్సవాలు.. బతుకమ్మకుంట ప్రారంభోత్సవం

**భారీగా ఏర్పాట్లు చేయండి: సిఎస్ ఆదేశం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** ఈనెల 29 న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే భారీ బతుకమ్మ కార్యక్రమంతో పాటు 26న రాష్ట్ర ముఖ్యమంత్రిచే బతుకమ్మకుంట ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. 29న నిర్వహించే కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లు- చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, అంబర్ పేట్ లో ప్రభుత్వం పునరుద్ధరించిన బతుకమ్మ కుంటను రాష్ట్ర ముఖ్యమంత్రి 26 న ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో హాజరవుతున్నందున తగు ఏర్పాట్లను చేపట్టాలని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వానాలను ప్రజాప్రతినిధులు, వీఐపీ లకు సకాలంలో పంపించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు. సాయంత్రం 4 గంటల నుండే పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ కుంటకు చేరుకునే అవకాశమున్నందున శానిటేషన్, తగు బందోబస్తు, తాగునీటి సదుపాయం తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. అదేవిధంగా, 29 న సరూర్ నగర్ స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గిన్నెస్ బుక్ రికార్డ్ బతుకమ్మ కార్యక్రమంలో దాదాపు 10 వేలకు పైగా మహిళలు బతుకమ్మలతో హాజరవుతారని వెల్లడించారు. సరూర్ నగర్ స్టేడియంలోనూ మహిళలకు మౌలిక సదుపాయాల ఏర్పాటుతో పాటు స్టేజి ఏర్పాట్లు-, విద్యుదీకరణ, శానిటేషన్ లను చేపట్టాలని రామకృష్ణా రావు స్పష్టం చేశారు. వీటితో పాటు-, 27 న ట్యాంక్ బండ్ పై సాయంత్రం బతుకమ్మ కార్నివల్, 29 న పీపుల్స్ ఎ÷-లాజా, 30 న ట్యాంక్ బండ్ పై పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశామని టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, నగర పోలీస్ కమిషనర్ సి.వీ. ఆనంద్, ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ కర్ణన్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి, హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల కలెక్టర్లు హరిచందన, నారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల హెచ్చరిక నేపథ్యం

**గిన్నిస్ బతుకమ్మ వేదిక సరూర్‌నగర్‌కు మార్పు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** బతుకమ్మ ఉత్సవాలను ఎల్‌బి స్టేడియం నుంచి సరూర్‌నగర్ స్టేడియానికి మార్చారు. ఈనెల 28 న ఎల్.బీ. స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన గిన్నిస్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఈవెంట్ ను 29 వ తేదీకి వాయిదా వేసినట్లు- రాష్ట్ర పర్యాటక శాఖ తెలియచేసింది. ఈ వరల్డ్ బుక్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవాన్ని ఎల్.బీ. స్టేడియంలో కాకుండా సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు- తెలిపింది. సరూర్ నగర్ లో సెప్టెంబర్ 29 న నిర్వహించే అతిపెద్ద బతుకమ్మ ఉత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవుతారని తెలిపింది. వరసగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ఎల్.బి స్టేడియం నుండి సరూర్ నగర్ స్టేడియంకు మార్చినట్లు- ఒక ప్రకటనలో పర్యాటక శాఖ తెలియచేసింది.

# ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

**మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం ● సుప్రీం కోర్టు స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీసు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

# కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలపై కేటీఆర్ ఫైర్

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయి**

**డాక్టర్ దంపతులు బీఆర్ఎస్ లో చేరిక**

**మోడీ, రేవంత్ రెడ్డిని నిలదీసిన కేటీఆర్**

**తెలంగాణను కాపాడండి**

**యువతకు కేటీఆర్ పిలుపు**



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేస్తుంటే, కేంద్రంలోని బీజేపీ సర్కార్ సామాన్యుడి నడ్డి విరుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూరియా కోసం రోడ్డెక్కిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం రేవంత్ రెడ్డి సిగ్గుమాలిన పనితనానికి నిదర్శనమన్నారు. ఇక జీఎస్టీ పేరుతో ఎనిమిదేళ్లుగా ప్రజల నుంచి రూ.15 లక్షల కోట్లు దోచుకున్న ప్రధాని మోడీ, ఇప్పుడు బిహార్ ఎన్నికల కోసం స్లాబులు తగ్గించి పండుగ చేసుకోవాలనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ దంపతులు ఒంటెల రోహిత్ రెడ్డి, గోగుల గౌతమి రెడ్డి (సీనియర్ గైనకాలజిస్ట్) బుధవారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని కూడా చేయలేదని కేటీఆర్ విమర్శించారు. "రైతు డిక్లరేషన్‌లో చెప్పిన ఏ ఒక్క హామీని అమలు చేయని రేవంత్ రెడ్డిది సిగ్గుమాలిన ప్రభుత్వం. యూరియా కోసం రైతులు రోడ్డెక్కితే పోలీసులతో పొట్టు పొట్టు కొట్టిస్తున్నారు. సూర్యాపేటలో యూరియా ఆందోళనలో పాల్గొన్న గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ఈ దాష్టికాన్ని మేము వదిలిపెట్టం. ఎస్సీ, ఎస్టీ, మానవ హక్కుల కమిషన్ల దృష్టికి తీసుకెళ్తాం. రైతులను కొట్టడమేనా రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కీ దుకాణ్? పాత రోజులు తెస్తానన్న రేవంత్ రెడ్డి అన్నంత పని చేసి, రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పిస్తున్నాడు. ఈ దుస్థితి తెలంగాణకు ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలి అని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హామీలివ్వడం, వాటిని గాలికొదలడం తప్ప చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. జీఎస్టీలోని అడ్డగోలు స్లాబులతో 8 ఏళ్లలో రూ.15 లక్షల కోట్లు దోచుకున్నారు. ఇప్పుడు బిహార్ ఎన్నికల కోసం స్లాబులు తగ్గించి, ప్రజలను పండుగ చేసుకోమనడం మోసం కాదా? దోచుకున్న ఆ డబ్బంతా తిరిగి ప్రజలకు చెల్లించాలి. నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తానన్న హామీ ఏమైంది? 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, పేదలందరికీ ఇళ్లు, బుల్లెట్ రైళ్లు వంటి హామీలను నిలబెట్టుకోలేకపోయారు. కానీ, దేవుడి పేరు చెప్పి ఎన్నికల్లో గెలుస్తున్నారు. రూ.350 ఉన్న సిలిండర్‌ను రూ.1200, రూ.65 ఉన్న పెట్రోల్‌ను రూ.100 దాటించారు. వీటి ధరలు తగ్గిస్తే ప్రజలు పండుగ చేసుకుంటారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 8 మంది చొప్పున ఎంపీలు గెలిచినా తెలంగాణకు వచ్చింది గుండు సున్నా అని కేటీఆర్ విమర్శించారు. పకోడీలు అమ్మడాన్ని కూడా ఉద్యోగంగా చెప్పుకోవడం బీజేపీ నేతల మూర[illegible]త్వం అన్నారు. శ్రీరాముడు కూడా బీజేపీ మోసాన్ని గ్రహించి అయోధ్యలో ఆ పార్టీని ఓడించారని చెప్పారు. మోడీ, చంద్రబాబు ఆడిస్తున్నట్లు ఆడుతున్న కోవర్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. చంద్రబాబు ప్రయోజనాల కోసమే మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయించకుండా కాలయాపన చేస్తున్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు 5 మీటర్లు పెంచడానికి రూ.70 వేల కోట్లు ఖర్చు పెడుతుంటే తప్పులేదు గానీ, కేసీఆర్ 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93 వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష కోట్ల అవినీతి జరిగిందని అబద్ధాలు ప్రచారం చేశారు. రూ.93 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా సాధ్యమో ప్రజలు కూడా ప్రశ్నించలేదు. అవినీతి జరిగి ఉంటే బ్యారేజీలు, పంప్‌హౌస్‌లు, సొరంగాలు ఎవరు కట్టారు? అని కేటీఆర్ నిలదీశారు. గత ఎన్నికల్లో ఓటమికి ప్రజలను నిందించాల్సిన అవసరం లేదని, నాయకులుగా తామే విఫలం అయ్యామన్నారు కేటీఆర్. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయనంతగా కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి చేశారు. కానీ, పదేళ్లలో మనం చేసిన పనులను ప్రజలకు సరిగ్గా చెప్పుకోలేకపోయాం. నాయకులుగా మనమందరం విఫలమయ్యాం. మోసపోతే గోసపడతాం అని కేసీఆర్ గారు ముందే హెచ్చరించారు. ఆయన చెప్పినట్లే ఇవాళ రాష్ట్రంలో దారుణ పరిస్థితులు ఉన్నాయి. ఎమ్మెల్యే ఓడిపోయినా ఫర్వాలేదు, కేసీఆర్ గెలిస్తే చాలని ప్రజలు భావించడం వల్లే మనకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి అని విశ్లేషించారు. గంగుల కమలాకర్, వినోద్ కుమార్ కష్టపడి కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ తెస్తే కాంగ్రెస్ దాన్ని ఆగం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ గౌతమి రెడ్డి స్ఫూర్తితో విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి వచ్చి తెలంగాణను కాంగ్రెస్, బీజేపీల నుంచి కాపాడుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలను నిజం చేయాలి. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటు, నీళ్లు, యూరియా ఎలా వచ్చాయి? కాంగ్రెస్ రాగానే ఎందుకు కరువయ్యాయి? రేవంత్ రెడ్డికి సత్తా లేకపోవడమే ఇందుకు కారణం. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు కేసీఆర్ ఆపలేదు. తలసరి ఆదాయంలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన రాష్ట్రాన్ని క్యాన్సర్ పేషెంట్' అంటూ రేవంత్ పరువు తీస్తున్నాడు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కరీంనగర్ ప్రజలు మరోసారి చైతన్యవంతమైన తీర్పు ఇవ్వాలి అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# కృష్ణా జలాలపై కాంగ్రెస్ డ్రామా


**నీటి వాటాపై కాంగ్రెస్‌ది పూటకో మాట - గడియకో లెక్క**

**కృష్ణా జలాల్లో తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెసే**

**సమ్మక్క సాగర్‌పై కాంగ్రెస్ డబ్బా ప్రచారం : హరీశ్ రావు**

**ఆల్మట్టి ఎత్తు పెంపుపై రేవంత్ రెడ్డి మౌనంపై విమర్శలు**

**నీటి హక్కులను కాపాడలేని సీఎం చరిత్ర హీనుడవుతాడు**



హైదరాబాద్, సెప్టెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కృష్ణా జలాల్లో వాటా 299 టీఎంసీలుగా ఒప్పుకుంది కాంగ్రెస్ పార్టీనేనని ఇప్పుడు అదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడటం హంతకుడే సంతాప సభ పెట్టినట్లుగా ఉందని మాజీ మంత్రి హరీశ్ రావు సెటైర్లు వేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. కృష్ణ జలాలపై తెలంగాణ ప్రభుత్వానిది పూటకో మాట గడియకో లెక్క అంటూ ఫైర్ అయ్యారు. చారిత్రక తప్పిదం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని తెలంగాణ సాగు నీటి రంగం చరిత్రలో ద్రోహులు వారేనని దుయ్యబట్టారు. కృష్ణా జలాల్లో 763 టీఎంసీలు ఇవ్వాలని డిమాండ్ చేశామంటూ మంగళవారం స్టేట్‌మెంట్ ఇచ్చారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి కృష్ణా బేసిన్ మీద 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇచ్చి ఏ ప్రాజెక్టులైన కట్టుకోండని చంద్రబాబుకు ఆఫర్ ఇచ్చాడని చెప్పారని చేశారు. మళ్లీ సెప్టెంబర్ 13న జరిగిన నీటి పారుదల శాఖ సమీక్షలో ఇదే సీఎం కృష్ణా జలాల్లో 904 టీఎంసీల వాటా సాధించి తీరాలె అంటాడని ఎద్దేవా చేశారు. మరోవైపు ఉత్తమ్ కుమార్ రెడ్డి 763 టీఎంసీల లెక్క చెప్పడం హస్యాస్పదంగా ఉందన్నారు. బేసిన్ల గురించి బేసిక్స్ అడిగితే వాళ్లకు తెలీదని, నీళ్ల వాటా గురించి అడిగితే నీళ్లు నములుతారని ఫైర్ అయ్యారు. పూటకో మాట మాట్లాడి పరువు తీసుకుంటున్నారని, వీళ్ల అజ్ఞానం వల్ల తెలంగాణ రాష్ట్రం హక్కుగా రావాల్సిన నీటి వాటాను కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ద్రోహం చేసినోళ్లే సుద్దులు చెబుతున్నారు. కృష్ణా నదీ జలాల్లో ఆంధ్రాకు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలని ఒప్పుకుందే కాంగ్రెస్ అని మళ్లీ సిగ్గులేకుండా తనపై విమర్శలు చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల హక్కుల విషయంలో తాము సంతకం పెట్టినట్లుగా నిరూపిస్తే రాజీనామా చేస్తామని అన్నారు. నిరూపించని లేని పక్షంలో ఉత్తమ్ రాజీనామా చేయాలన్నారు. తెలంగాణ ప్రాంత హక్కులకు ఉమ్మడి రాష్ట్రంలోనే మరణ శాసనం రాసింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసిందని, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా తిరిగి వాటలు కేటాయించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు.

**సమక్క సాగర్‌పై డబ్బా ప్రచారం**

సమ్మక్క సారక్క బ్యారేజ్‌కు మంత్రి ఉత్తమ్ అనుమతులు సాధించినట్లు చెప్పుకుంటున్నాడని హరీశ్ రావు ఆరోపించారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఆయన తీరు ఉందన్నారు. ఛత్తీస్‌గఢ్‌తో కేవలం 50 ఎకరాల ముంపునకు సంబంధించి సూత్రప్రాయ అంగీకారం కుదిరితే ఏదో గొప్పలు సాధించినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసిన తప్పులను సరిదిద్ది, దేవాదులను పటిష్టం చేసేందుకు 7 టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సారక్క బ్యారేజ్‌ను కేసీఆర్ నిర్మించిందని అన్నారు. 83 మీటర్లకు డీపీఆర్‌ను పంపామని అన్ని డైరెక్టరేట్ల నుంచి అనుమతులు సాధించామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్, కర్ణాటక కాంగ్రెస్ కలిసి చేస్తున్న ద్రోహం చేస్తున్నాయని అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే సీఎ రేవంత్ రెడ్డి బిహార్ కు వెళ్లి రాజకీయాలు చేస్తున్నాడని ఫైర్ అయ్యారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని కర్ణాటక కేబినెట్ నిర్ణయం తీసుకుంటే ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. కేవలం 100 టీఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదని కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక సర్కార్ కుట్రలు పన్నుతోందని అన్నారు. తెలంగాణ రైతుల పొట్టగొడు తుంటే కర్ణాటక సర్కార్‌ను ఆపే ధైర్యం లేదా ధ్వజమెత్తారు. బనకచర్ల రూపంలో కృష్ణా నీళ్లను ఏపీ కొల్లగొడితే మౌనమని ఇప్పుడు కర్ణాటక కొల్లగొడుతుంటే అదే తీరున వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని సీఎం రేవంత్ రెడ్డి ఈ నీళ్ల దోపిడిని అడ్డుకోకపోతే చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని హరీశ్ రావు అన్నారు.

## కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి చెడు ఆహారపు అలవాట్లే కాదు..

# ఇది కూడా కారణం.!

కిడ్నీలు మన శరీరంలో ఒక ముఖ్యమైన అవయవం, రక్తాన్ని ఫిల్టర్ చేసి, విషాన్ని, అదనపు నీటిని తొలగిస్తాయి. ఈ ప్రక్రియ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తుంది. మూత్రపిండాలు శరీరంలోని ఖనిజాలు, ద్రవాల సమతుల్యతను కాపాడుతాయి, తద్వారా శరీరం ఆరోగ్యంగా పనిచేస్తుంది. అయితే, అధిక మొత్తంలో కాల్షియం, ఆక్సలేట్ లేదా యూరిక్ యాసిడ్ మూత్రంలో పేరుకుపోయినప్పుడు, అవి క్రమంగా కిడ్నీ స్టోన్‌లను ఏర్పరుస్తాయి. ఈ రాళ్ళు పరిమాణంలో చిన్నవిగా ఉండవచ్చు కానీ కొన్నిసార్లు మూత్రపిండాలు లేదా మూత్ర నాళాన్ని అడ్డుకునేంత పెద్దవిగా పెరుగుతాయి. చాలా తక్కువ నీరు తాగడం, ఎక్కువ ఉప్పు లేదా ప్రోటీన్ తీసుకోవడం, జీవనశైలి లోపాలు, జన్యుపరమైన కారకాలు కిడ్నీ స్టోన్ ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయి.

కిడ్నీలో రాళ్ళు మొదట్లో చిన్నగా ఉన్నప్పుడు పెద్దగా ఇబ్బంది కలిగించకపోవచ్చు, కానీ అవి పెద్దవయ్యే కొద్దీ శరీరానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తాయి. అవి మొదట మూత్ర నాళాన్ని అడ్డుకుంటాయి, దీనివల్ల తీవ్రమైన నొప్పి, మంట వస్తుంది. కొన్నిసార్లు, మూత్రంలో రక్తం కనిపిస్తుంది. రాయి చాలా కాలం పాటు మూత్రపిండాలలో లేదా మూత్ర నాళంలో ఉండిపోతే, అది మూత్రాన్ని అడ్డుకుంటుంది. మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. నిరంతర నొప్పి మూత్రపిండాల పనితీరును తగ్గిస్తుంది. పెద్ద రాళ్ళు శాశ్వత మూత్రపిండాల నష్టాన్ని కలిగిస్తాయి, డయాలసిస్ లేదా శస్త్రచికిత్స అవసరం కావచ్చు. ఇంకా, మూత్రపిండాలపై దీర్ఘకాలిక ఒత్తిడి అధిక రక్తపోటు, ఇతర గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, కిడ్నీలో రాళ్లను తేలికగా తీసుకోవడం ప్రమాదకరం.

కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి కేవలం ఆహారం లేదా అలవాట్లే కారణం కాదు, కొన్నిసార్లు, అవి జన్యుపరంగా కూడా సంక్రమిస్తాయి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం, దాదాపు 20 నుండి 30 శాతం కిడ్నీలో రాళ్ల సమస్యలు ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తాయి. దీని అర్థం తల్లిదండ్రులు లేదా దగ్గరి బంధువులకు కిడ్నీలో రాళ్లు ఉంటే, తరువాతి తరానికి ప్రమాదం పెరుగుతుంది. దీనికి ప్రధాన కారణం శరీర జీవక్రియ ప్రక్రియ అని నిపుణులు వివరిస్తున్నారు. కొంతమందికి సహజంగానే వారి శరీరంలో కాల్షియం, యూరిక్ యాసిడ్ లేదా ఆక్సలేట్ అధిక స్థాయిలో ఉంటాయి.

ఈ పరిస్థితిలో, సాధారణ ఆహారం తీసుకున్నప్పటికీ, మూత్రపిండాల్లో రాళ్లు వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, పునరావృతమయ్యే కుటుంబాలలో జన్యుశాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందని నమ్ముతారు. తగినంత నీరు తీసుకోకపోవడం, ఉప్పు, ప్రోటీన్ అధికంగా తీసుకోవడం లేదా తరచుగా మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు జీవనశైలి కారకాలు కూడా ఈ పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తాయి. అందువల్ల, కుటుంబంలో ఎవరికైనా మూత్రపిండాల్లో రాళ్ల ఉన్నట్లయితే ఆ కుటుంబ సభ్యులు మొదటి నుండి అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా చెక్ చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఏం చేయాలి?**

రోజంతా తగినంత నీరు తాగాలి.

ఉప్పు, ప్రోటీన్ తగినంత మాత్రమే తీసుకోవాలి.

పాలకూర, చాక్లెట్, టీ వంటి ఆక్సలేట్‌లు అధికంగా ఉండే ఆహారాలను పరిమితం చేయండి.

మీ ఆహారంలో తాజా కూరగాయలు, పండ్లను చేర్చుకోండి.

ఆల్కహాల్, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండండి.

కమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి.



## భోజనం చేసిన వెంటనే ఈ పనులు అసలు చేయకండి.. ఎందుకంటే



మనం తీసుకునే ఆహారమే మన శరీరానికి శక్తిని అందిస్తుంది. అందుకే అందరూ... సాధ్యమైనంత వరకు పోషకాహారమే తీసుకుంటారు. అయితే తిన్న తర్వాత మనం ఏం చేస్తున్నామన్నది కూడా ముఖ్యమే. చాలా మంది.. భోజనం చేసిన వెంటనే కొన్ని పనులు చేస్తారు. అవి శరీరానికి హాని కలిగిస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో భోజనం చేసిన తర్వాత ఈ విధంగా మాత్రం అసలు చేయవద్దంటూ కొన్ని కీలక సూచనలు చేస్తున్నారు. అవి ఏమిటంటే..

**తిన్న వెంటనే నీరు..**

చాలా మందికి భోజనం చేసిన వెంటనే నీరు తాగే అలవాటు ఉంటుంది. ఇది కడుపులోని ఆమ్లాలు, జీర్ణ ఎంజైముల సమతుల్యతను దెబ్బ తీస్తుందని ఆరోగ్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తద్వారా ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో గ్యాస్ట్రిక్ , అజీర్ణం, కడుపు ఉబ్బరంతోపాటు పలు సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ నేపథ్యంలో భోజనం చేసిన తర్వాత కనీసం 30 నిమిషాలు అనంతరం నీరు తాగడం మంచిదని చెబుతారు.

**వెంటనే నిద్ర పోవడం..**

చాలా మంది భోజనం చేసిన వెంటనే నిద్రపోతారు. కానీ ఇది జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. కడుపులో ఆహారం సరిగ్గా అరగక పోవడంతో.. గుండెల్లో మంట, కడుపులో ఆమ్లం, జీర్ణ సమస్యలు వస్తాయి. దీంతో పాటు శరీరంలో కొవ్వు పేరుకు పోయే అవకాశాలు పెరుగుతాయి. ఈ నేపథ్యంలో భోజనం చేసిన తర్వాత కొంతసేపు నడవడం మంచిది.

**భోజనం అనంతరం..**

భోజనం తర్వాత కొంత మంది సిగరెట్లు కాల్చే అలవాటు ఉంటుంది. కానీ ఇది ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. దీనిపై పరిశోధనలు సైతం జరిగాయి. భోజనం తర్వాత సిగరెట్లు తాగడం వల్ల శరీర అవయవాలకు 10 రెట్లు అధికంగా నష్టం జరుగుతుందంటున్నారు. ఇది ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్, జీర్ణ సమస్యల ప్రమాదాన్ని పెంచుతోందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సిగరెట్లు తాగడం మానేయడం ఉత్తమం. మాన లేకుంటే.. భోజనం తర్వాత కొంత సమయం తీసుకోవాలని చెబుతున్నారు.

**వెంటనే.. టీ, కాఫీ వద్దు..**

భోజనం చేసిన వెంటన టీ లేదా కాఫీ తాగవద్దు. వీటిలో కెఫిన్ ఉంటుంది. ఇది శరీరంలోని ఐరన్, ఇతర పోషకాల శోషణను నిరోధిస్తుంది. ముఖ్యంగా మహిళల్లో రక్త హీనత సమస్యను పెంచుతుంది. ఒక వేళ.. భోజనం అనంతరం వీటిని తీసుకోవాలంటే.. కనీసం గంట తర్వాత తీసుకోవడం శ్రేయస్కరం.

**తిన్న వెంటనే వ్యాయామం..**

భోజనం చేసిన వెంటనే అధిక శారీరక శ్రమ చేయడం లేదా వ్యాయామం చేయడం వల్ల ఉదరంపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ సమయంలో.. కండరాల వైపు రక్త ప్రవాహం అధికమవుతుంది. కానీ జీర్ణవ్యవస్థకు అవసరమైన రక్తం అందదు. దీని వల్ల కడుపు నొప్పి, వాంతాలు, గ్యాస్, అజీర్ణం తదితర సమస్యలు ఉత్పన్నమవుతాయి. అందువల్ల భోజనం చేసిన తర్వాత కనీసం 90 నిమిషాల నుంచి 2 గంటల తర్వాత వ్యాయామం చేయడం ఉత్తమం. ఇక ఆరోగ్యకర జీవితానికి, మనం భోజనం చేసిన తర్వాత.. ఏం చేశామనేది కూడా అత్యంత ముఖ్యం. నీరు తాగడం, నిద్ర అలవాట్లు, సిగరెట్ కాల్చడం, కాఫీ, టీ వినియోగంతోపాటు వ్యాయామం.. ఇవన్నీ సరైన సమయంలో చేయాల్సి ఉంటుంది. అలా అయితేనే జీర్ణక్రియ సులభం అవుతుంది. అంతేకాదు.. దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇది దోహదపడుతుంది.

## రోజూ మధ్యాహ్నం సమయంలో మజ్జిగలో

# అల్లం రసం కలిపి తాగండి..

### అనేక లాభాలు కలుగుతాయి..!



మజ్జిగను చాలా మంది ఎంతో ఇష్టంగా తాగుతుంటారు. మజ్జిగను అన్నంలో కలిపి తింటారు. లేదా నేరుగా తాగుతారు. మజ్జిగ ప్రో బయోటిక్ ఆహారాల జాబితాకు చెందుతుంది. అందువల్ల మజ్జిగను సేవిస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. భారతీయులు మజ్జిగను ఎంతో కాలం నుంచి తమ రోజువారి ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు గాను చాలా మంది మజ్జిగను సేవిస్తుంటారు. దీని వల్ల వేసవి తాపం తగ్గుతుంది. శరీరంలోని వేడి తొలగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అయితే మజ్జిగలో అల్లం రసం కలిపి తాగితే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. మజ్జిగలో అల్లం రసం కలిపి సేవించడం వల్ల పలు వ్యాధులు నయం అవుతాయని వారు అంటున్నారు. మజ్జిగలో అల్లం రసం కలిపి తాగితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**జీర్ణ వ్యవస్థకు..**

మజ్జిగ అద్భుతమైన ప్రో బయోటిక్ డ్రింక్‌గా పనిచేస్తుంది. ఇది లాక్టో బేసిల్లస్ అనే మంచి బ్యాక్టీరియాను కలిగి ఉంటుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మజ్జిగను తాగితే జీర్ణశక్తి పెరుగుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అల్లం వల్ల జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీని వల్ల గ్యాస్ తొలగిపోతుంది. జీర్ణాశయం ఆరోగ్యంగా ఉంటుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. మజ్జిగకు శరీరాన్ని సహజసిద్ధంగా చల్ల బరిచే గుణాలు ఉంటాయి. కనుక శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. వేడి వాతావరణంలో ఉండేవారు మజ్జిగలో అల్లం రసం కలిపి సేవిస్తే ఫలితం ఉంటుంది. శరీరంలోని వేడి తొలగిపోతుంది. అలాగే జ్వరం వచ్చిన వారు తాగితే త్వరగా కోలుకుంటారు. శరీరం చల్లబడుతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఉత్సాహంగా మారుతారు.

**రోగ నిరోధక శక్తికి..**

మజ్జిగను తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. మజ్జిగలో ఉండే ప్రో బయోటిక్స్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. అల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్ సమ్మేళనాలుగా కూడా పనిచేస్తాయి. అందువల్ల మజ్జిగలో అల్లం రసం కలిపి సేవిస్తే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. మజ్జిగలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని ఎలక్ట్రోలైట్స్‌ను సమతుల్యంలో ఉంచుతుంది. దీని వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. శరీరం కోల్పోయిన ద్రవాలను తిరిగి పొందుతుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు.

**కొవ్వు కరిగేందుకు..**

మజ్జిగలో అల్లం రసం కలిపి సేవించడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. మజ్జిగలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి మజ్జిగ మేలు చేస్తుంది. మజ్జిగను సేవిస్తుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మజ్జిగలో అల్లం రసం కలిపి సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇక మజ్జిగను మధ్యాహ్నం పూట సేవిస్తే మంచిది. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది కనుక రాత్రి పూట సేవిస్తే శరీరంలో కఫం చేరే అవకాశం ఉంటుంది. కనుక మజ్జిగను మధ్యాహ్నం సేవించాలి. ఇలా మజ్జిగలో అల్లం రసం కలిపి తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# బాదంనూనెను తాగవచ్చా..?

### దీంతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి..?

బాదంపప్పును తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. బాదంపప్పును తింటే అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేస్తాయి. బాదంపప్పును రోజూ నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు సూచిస్తుంటారు. బాదంపప్పులతో స్వీట్లను కూడా తయారు చేస్తుంటారు. అయితే బాదంపప్పు మాత్రమే కాదు, దీని నూనె కూడా మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. బాదంనూనెలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి బిటర్ ఆల్మండ్ ఆయిల్ కాగా మరొకటి స్వీట్ ఆల్మండ్ ఆయిల్. బిటర్ ఆల్మండ్ ఆయిల్ పేరుకు తగినట్లుగానే చేదుగా ఉంటుంది. దీన్ని ఔషధంగా లేదా మసాజ్ కోసం వాడుతారు. కనుక దీన్ని లోపలికి తీసుకోకూడదు. కానీ స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను మాత్రం నేరుగా లోపలికి తీసుకోవచ్చు. లేదా వంటకాల్లోనూ ఉపయోగించవచ్చు. ఈ క్రమంలోనే స్వీట్ ఆల్మండ్ ఆయిల్ వల్ల మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి.



**గుండె ఆరోగ్యానికి..**

స్వీట్ ఆల్మండ్ ఆయిల్ లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ నూనెలో ఓలియిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. అందువల్ల ఈ నూనెను తీసుకుంటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. తియ్యని బాదంనూనెను స్వల్ప మొత్తాల్లో తీసుకుంటే సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది.

**చర్మ సంరక్షణకు..**

బాదం నూనెలో విటమిన్ ఇ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోజూ ఒక టేబుల్ స్పూన్ తియ్యని బాదంనూనెను తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభించి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెను చర్మానికి లేదా శిరోజాలకు రాయవచ్చు. ఇది మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. చర్మానికి కావల్సిన తేమను, మృదుత్వాన్ని అందిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి మేలు చేస్తుంది. బాదంనూనెలో ఉండే విటమిన్ ఇ వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. బాదంనూనెలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు జుట్టు కుదుళ్ల వద్ద ఉండే దురదను తగ్గిస్తాయి. చుండ్రు నుంచి బయట పడేలా చేస్తాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి.

**ఎలా తీసుకోవాలి..?**

స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కొందరు వంట నూనెగా కూడా ఉపయోగిస్తారు. కొందరు నేరుగా తీసుకుంటారు. అయితే ఫుడ్ గ్రేడ్, అన్ రిఫైన్డ్, వర్జిన్ అనే పేర్లతో ఉండే స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను వాడడం మంచిది. ఇలా లభించూ నూనె అధిక నాణ్యతను కలిగి ఉంటుంది. పోషక విలువలు అధికంగా ఉంటాయి. బిటర్ ఆల్మండ్ ఆయిల్‌ను లోపలికి తీసుకోకూడదు. కానీ చర్మం లేదా శిరోజాలకు రాయవచ్చు. తియ్యని బాదంనూనెను ఒక టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుంటే 120 క్యాలరీల శక్తి లభిస్తుంది. మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు 9.4 గ్రాములు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు 2.3 గ్రాములు లభిస్తాయి. విటమిన్ ఇ ని అధిక మొత్తంలో పొందవచ్చు. స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కేవలం వంటల్లోనే కాక సలాడ్స్, స్మూతీలపై చల్లి కూడా తీసుకోవచ్చు. ఇలా ఈ నూనెను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# బంగ్లాపై ఘన విజయం ఫైనల్లో భారత్..

## రాణించిన అభిషేక్, కుల్దీప్

## సైఫ్ ఒంటరిపోరు వృథా

దుబాయ్: ఆసియా కప్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. టోర్నీలో అపజయమెరుగని టీమ్ఇండియా ..మరో మ్యాచ్ మిగిలుండగానే ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. బుధవారం జరిగిన సూపర్-4 పోరులో భారత్ 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలుత టీమ్ఇండియా 20 ఓవర్లలో 168/6 స్కోరు చేసింది. అభిషేక్‌శర్మ(37 బంతుల్లో 75, 6ఫోర్లు, 5సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, హార్దిక్ పాండ్యా(38) ఆఖర్లో చెలరేగాడు. రిషాద్(2/27)రెండు వికెట్లు తీశాడు. లక్ష్యఛేదనలో బంగ్లా 19.3 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. సైఫ్ హసన్(51 బంతుల్లో 69, 3ఫోర్లు, 5సిక్స్‌లు) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది. కుల్దీప్‌యాదవ్ (3/18), బుమ్రా (2/18), వరుణ్ (2/29) జట్టు విజయంలో కీలకమయ్యారు.



**అభిషేక్ ధమాకా:**

టోర్నీలో సూపర్‌ఫామ్ మీదున్న అభిషేక్‌శర్మ మరోమారు అదరగొట్టాడు. ఆరు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న అభిషేక్..మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. మరో మూడు బంతుల తేడాతో కీపర్ జేకర్ అలీ క్యాచ్ విడిచిపెట్టడంతో అభిషేక్‌కు రెండో సారి లైఫ్ వచ్చింది. మరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ మంచి పరిణతి కనబరిచాడు. నసుమ్ నాలుగో ఓవర్‌లో వరుస బంతుల్లో గిల్ ఫోర్, సిక్స్‌తో విరుచుకుపడగా, తానేం తక్కువ కాదన్నట్లు అభిషేక్ బ్యాటు ఝులిపిస్తూ సిక్స్ కొట్టడంతో 21 పరుగులు వచ్చాయి. మరుసటి ఓవర్‌లో ముస్తాఫిజుర్‌కు సిక్స్‌తో స్వాగతం పలికిన అభిషేక్ మరో సిక్స్‌తో ఆకట్టుకున్నాడు. తన దూకుడును మరో స్థాయికి తీసుకెళుతూ ఈ యువ బ్యాటర్ నాలుగు ఫోర్లతో 17 పరుగులు పిండుకోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్ఇండియా వికెట్ నష్టపోకుండా 72 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన రిషాద్ హుస్సేన్ బౌలింగ్‌లో తొలి బంతిని ఫోర్‌గా బాదిన గిల్ మూడో బంతికి ఔటయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ప్రమోషన్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివమ్ దూబే(2) తీవ్ర నిరాశపరిచాడు. స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుంటాడనుకున్న దూబే..రిషాద్ బౌలింగ్‌లో రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో అభిషేక్ 25 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్..అభిషేక్‌కు జతకలిశాడు. వీరిద్దరు ఇన్నింగ్స్ చక్కదిద్దుతారు అనుకున్న తరుణంలో ముస్తాఫిజుర్ 12వ ఓవర్‌లో అభిషేక్..రిషాద్ సూపర్ ఫీల్డింగ్‌తో రనౌట్ అయ్యాడు. ఇదే ఓవర్ ఆఖరి బంతికి సూర్య కూడా ఔట్ కావడంతో టీమ్ఇండియా 114కు నాలుగు వికెట్లు కోల్పోయింది. తిలక్‌వర్మ(5) ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. శాంసన్ కంటే ముందు వచ్చిన అక్షర్‌పటేల్(10 నాటౌట్) జిడ్డుగా ఆడగా, ఉన్నంతసేపు హార్దిక్‌పాండ్యా ట్రేడ్‌మార్క్ షాట్లు ఆడటంతో టీమ్ఇండియాకు పోరాడే స్కోరు దక్కింది. తొలి 10 ఓవర్లలో 96 పరుగులు చేసిన టీమ్ఇండియా..బంగ్లా కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చివరి 10 ఓవర్లలో 72 పరుగులకే పరిమితమైంది.

**సైఫ్ ఒంటరిపోరాటం:**

నిర్దేశిత లక్ష్యఛేదనలో బంగ్లాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. బుమ్రా వేసిన రెండో ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన తంజిద్ హసన్ (1)..దూబేకు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పర్వేజ్‌తో కలిసి సైఫ్ హసన్..భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. వరుణ్ 5వ ఓవర్‌లో మూడు ఫోర్లతో 13 పరుగులతో జోరు ప్రదర్శించాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన కుల్దీప్..పర్వేజ్‌ను ఔట్ చేయడంతో రెండో వికెట్‌కు 42 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌నకు బ్రేక్ పడింది. హృదయ్(7) ఊరించే బంతితో అక్షర్ పటేల్ బోల్తా కొట్టించగా, షమీమ్ హుస్సేన్(0)ను వరుణ్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సైఫ్ దూకుడు తగ్గించలేదు. ఈ క్రమంలో పలుమార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న సైఫ్ 36 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. సూర్యకుమార్ సూపర్‌త్రోతో అలీ(4) రనౌట్ కాగా, బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. సైఫ్‌ను బుమ్రా పెవిలియన్ పంపగా, తిలక్ బౌలింగ్‌లో ముస్తాఫిజుర్(6) ఆఖరి వికెట్‌గా ఔటయ్యాడు.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 20 ఓవర్లలో 168/6(అభిషేక్ 75, హార్దిక్ 38, రిషాద్ 2/27, తంజిమ్ 1/27), బంగ్లాదేశ్: 19.3 ఓవర్లలో 127 ఆలౌట్(సైఫ్ 69, పర్వేజ్ 21, కుల్దీప్ 3/18, బుమ్రా 2/18)

## పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలు సజీవం

సూపర్ 4లో తమ రెండో మ్యాచ్‌లో నెగ్గిన పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలను పాకిస్థాన్ సజీవంగా ఉంచుకుంది. తొలి మ్యాచ్‌లో భారత్‌తో ఓడిన పాక్, తాజాగా శ్రీలంకతో పోరుతో నెగ్గింది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ అతి కష్టంమీద ఛేదించింది. చిన్న టార్గెట్‌కే పాకిస్థాన్ చెమటోడ్చింది. 18ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పాక్ లక్ష్యాన్ని అందుకుంది. నవాజ్ (38 పరుగులు బీ 24 బంతుల్లో 3x4, 3x6), తలాత్ (32లి పరుగులుబీ 30 బంతుల్లో 4x4) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. లంక బౌలర్లలో తీక్షణ, హసరగం చెరో 2 వికెట్లు, చమీర 1 వికెట్ పడగొట్టారు. శ్రీలంకను తక్కువ స్కోర్?కే పరిమితం చేసిన పాకిస్థాన్, బ్యాటింగ్?లో అంత ఈజీగా రాణించలేదు. ఓ దశలో 11.1 ఓవర్లకు 80 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ నవాజ్, తలాత్ జాగ్రత్తగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేస్తూ విజయం వైపు నడిపారు. అతి కష్టంమీద విజయం అందించి, పాక్?ను ఫైనల్ రేసులో నిలిపారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులే చేయగలిగింది. అఫ్రిది ధాటికి 18 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. నిసంక (8 పరుగులు), కుషాల్ మెండీస్ (0) ఔటయ్యారు. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. కెప్టెన్ అసలంక (20 పరుగులు), కుశాల్ పెరీరా (15 పరుగులు) ఇన్నింగ్స్‌ను కాస్త చక్కదిద్దారు. ఆ తర్వాత మళ్లీ పట్టు కోల్పోయింది. కమిందు మెండిస్ (50 పరుగులుబీ 44 బంతుల్లో 3%ఇ4, 2ఇ%6) పోరాటంతో శ్రీలంక ఆ మాత్రం గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. ఓ దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆ జట్టును కమిందు ఆదుకున్నాడు. చివర్లో హసరంగ (15 పరుగులు), కరుణరత్నే (17) తలో చేయి వేశారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 3, రవూఫ్, హుస్సేన్ తలాత్ 2 వికెట్లతో ఆ జట్టును దెబ్బతీశారు.




## అమెరికా క్రికెట్‌పై ఐసీసీ వేటు!




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఇటీవల అమెరికా క్రికెట్ సభ్యత్వాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఐసీసీ తమ ప్రకటనలో ఈ సస్పెన్షన్‌కు గల పలు ప్రధాన కారణాలను స్పష్టం చేసింది. అమెరికా క్రికెట్ సంస్థ తమ సభ్యత్వ బాధ్యతలను నియమాలను సరిగా పాటించడంలో పదే పదే విఫలమైంది. ఒక పటిష్టమైన పాలనా వ్యవస్థను రూపొందించుకోవడంలో విఫలం కావడం ఈ నిర్ణయానికి ముఖ్యం కారణం. అమెరికా క్రికెట్ యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్, పారాలింపిక్ కమిటీ (USOPC) నుండి నేషనల్ గవర్నింగ్ బాడీ (NGB) హోదా పొందలేకపోయింది. ఇది ఒక జాతీయ క్రీడా సంస్థకు తప్పనిసరి.అమెరికా క్రికెట్ తీసుకున్న కొన్ని చర్యలు అమెరికాలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ క్రికెట్ క్రీడకు చెడ్డపేరు తెచ్చిపెట్టాయి. ఇది కూడా సస్పెన్షన్‌కు ఒక ప్రధాన కారణం.ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ఐసీసీ ఒక సంవత్సరం గడువు ఇచ్చినా, అమెరికా క్రికెట్ దాన్ని పాటించలేకపోయింది. అందుక, ఈ క్రీడ దీర్ఘకాల ప్రయోజనాలను కాపాడేందుకు సస్పెన్షన్ తప్పనిసరైందని ఐసీసీ పేర్కొంది.ఈ సస్పెన్షన్ అమెరికా జాతీయ జట్ల ఆటగాళ్లను ప్రభావితం చేయకుండా ఐసీసీ చర్యలు తీసుకుంది. అమెరికా పురుషుల, మహిళల జట్లు యథావిధిగా ఐసీసీ టోర్నమెంట్లలో పాల్గొనడానికి అనుమతించింది. దీనితో పాటు లాస్ ఏంజెల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చాలనే ప్రయత్నాలు సజావుగా సాగేలా చూడటానికి కూడా ఐసీసీ హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి జాతీయ జట్ల నిర్వహణ, పరిపాలన బాధ్యతలను తాత్కాలికంగా ఐసీసీ లేదా దాని ప్రతినిధులు పర్యవేక్షిస్తారు. దీని వల్ల ఆటగాళ్లకు మద్దతు లభించడంతో పాటు భవిష్యత్తు టోర్నమెంట్లకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సన్నాహాలు చేసుకోవచ్చు.అమెరికా క్రికెట్ తమ సభ్యత్వాన్ని తిరిగి పొందడానికి ఐసీసీ ఓ మార్గాన్ని చూపించింది. దీని కోసం ఒక సాధారణీకరణ కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ అమెరికా క్రికెట్‌తో కలిసి పనిచేసి, పాలనాపరమైన, ఆర్థికపరమైన, నియమ నిబంధనలకు సంబంధించిన సంస్కరణలను అమలు చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది. ఈ సంస్కరణలు ఎంతవరకు పురోగతి సాధించాయో కూడా ఈ కమిటీ నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఈ కమిటీ సూచనలను అమలు చేసి ఐసీసీకి సంతృప్తి కలిగేలా సంస్కరణలు చేపడితేనే అమెరికా క్రికెట్ సభ్యత్వం తిరిగి పునరుద్ధరించబడుతుంది.అమెరికాలో క్రికెట్‌కు సంబంధించిన వివాదాలు ఇదే మొదటి సారి కాదు. గతంలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా క్రికెట్ అసోసియేషన్ సంస్థను కూడా ఇదే తరహా పాలనా వైఫల్యాల కారణంగా 2017లో ఐసీసీ బహిష్కరించింది. దాని స్థానంలో అమెరికా క్రికెట్ ఏర్పడింది. 2024లో వెస్టిండీస్‌తో కలిసి టీ20 ప్రపంచ కప్ ను విజయవంతంగా నిర్వహించినప్పటికీ.. అమెరికా క్రికెట్ బోర్డు తమ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోలేకపోయింది. గత సంవత్సరం ఐసీసీ వార్షిక సమావేశంలో దీనికి ఒక ఏడాది గడువు ఇచ్చినా.. ఆ గడువు ముగియడంతో ఈ సస్పెన్షన్ నిర్ణయం తప్పనిసరైంది. ఈ తాజా పరిణామం అమెరికాలో క్రికెట్ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.

## ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

### 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్ ప్లేస్‌లో

ఆసియా కప్‌లో రాణిస్తున్న టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్‌ప్లేస్‌లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్‌లో ఉన్నాడు . ఇక టీమ్ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్‌తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకుమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్ దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్ఇండియా ప్లేయర్లు ఉన్నారు. 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్‌తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్‌తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్‌గా అరుదైన ఘనత సాధించాడు. అభిషేక్ కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్‌టైమ్ బెస్ట్) ఉన్నారు. భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్‌కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్?ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది. మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్‌లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 703 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్ (660 రేటింగ్స్) ఆరు స్థానాలు మెరుగుపడి టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు 9వ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఇక ఈ లిస్ట్‌లో భారత్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్స్)తో టాప్‌లో ఉన్నాడు.

## అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై

ప్రత్యర్థి ఎవరైనా సరే ఆసియా కప్‌లో పాకిస్థాన్ ఆటగాళ్ల తీరు మాత్రం మారడం లేదు. కవ్వింపు చర్యలు మ్యాచ్ మ్యాచ్?కూ పెరిగిపోతున్నాయి. తాజాగా శ్రీలంకతో మ్యాచ్‌లోనూ మైదానం హీట్ ఎక్కింది. శ్రీలంక బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్, శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగను ఔట్ చేశాడు. అనంతరం హసరంగను రెచ్చగొట్టే విధంగా అబ్రార్ సెలబ్రేషన్ చేసుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ మ్యాచ్‌లో తొలుత శ్రీలంక బ్యాటింగ్‌కు దిగింది. అయితే లంక బ్యాటింగ్ అంత ఆశించిన స్థాయిలో సాగలేదు. 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి లంక కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హసరంగా, కమిందు మెండిస్‌తో జత కట్టాడు. అతడితో భాగస్వామ్యం నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. 13 బంతుల్లోనే 15 పరుగులు బాది (2 ఫోర్లు) మంచి టచ్‌లో కనిపించాడు.అయితే అతడిని అబ్రార్ 12.1 ఓవర్ వద్ద ఓట్ చేశాడు. క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో అబ్రార్ తన అహంకారాన్ని ప్రదర్శించాడు. హసరంగ సిగ్నేచర్ సెలబ్రేషన్ (ఫోన్ కాల్)ను అబ్రార్ అనుకరించాడు. హసరంగను రెచ్చగొట్టే విధంగా అతడి వైపునకు కోపంగా చూస్తూ సెలబ్రేషన్ చేసుకున్నాడు.కాగా, 134 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాక్ అంత ఈజీగా నెగ్గలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (24 పరుగులు), ఫకర్ జమాన్ (17) వేగంగా ఆడడంతో పాక్ త్వరగానే నెగ్గుతుందని అనిపించింది. కానీ, ఆరో ఓవర్లో ఒక బంతి గ్యాప్‌లో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ చేరారు. 5.5 ఓవర్ వద్ద జమాన్ భారీ షాక్‌కు ప్రయత్నించగా, హసరంగ సూపర్ క్యాచ్ పట్టాడు.దీంతో పాక్‌కు కౌంటర్‌గా అబ్రార్ సెలబ్రేషన్‌ను హసరంగ అనుకరించాడు. రెండు చేతులు కట్టుకొని 'పెవిలియన్‌కు వెళ్లిపో' అన్నట్లు అబ్రార్ చేసే సెలబ్రేషన్‌ను హసరంగా అనుకరించాడు. దీంతో అబ్రార్ తల కిందకు దించుకున్నాడు. ఇలా అబ్రార్‌కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన హీట్ సీన్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కష్టం మీద నెగ్గింది. 134 రన్స్‌ను 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇక మ్యాత్ అనంతరం షేక్‌హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో హసరంగ- అబ్రార్ ఒకరినొకరు ఎదురుపడ్డారు. మళ్లీ ఏదైనా గొడవ జరుగుతుందా అని అందరూ అనుకున్నారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఇద్దరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి ఇరువురు ఒక హగ్ ఇచ్చుకున్నారు.

## ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు జైత్ర యాత్ర

### 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాపై విజయం

### విధ్వంసం సృష్టించిన వైభవ్ సూర్యవంశీ



ఆస్ట్రేలియా గడ్డపై భారత అండర్ 19 జట్టు దుమ్మురేపుతోంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత కుర్రాళ్ల జట్టు 51 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా అండర్ 19 టీమ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ(68 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 70), విహాన్ మల్హోత్ర(74 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 70), అభిజ్ఞాన్ కుందు(64 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు.కెప్టెన్ ఆయుష్ మాత్రే(0, 3/27) బ్యాటింగ్‌లో విఫలమైన బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత అండర్ 19 జట్టు 49.4 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా అండర్ 19 బౌలర్లలో విల్ బైరమ్ మూడు వికెట్లు తీయగా.. యశ్ దేశ్‌ముఖ్ రెండు వికెట్లు పడగొట్టాడు. బార్టన్, స్నిల్లర్, జాన్ జేమ్స్, ఆర్యన్ శర్మ తలో వికెట్ తీసారు.అనంతరం ఆస్ట్రేలియా అండర్ 19 జట్టు 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌటైంది. జయ్‌డెన్ డ్రాపర్(72 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 107) సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. ఆర్యన్ శర్మ(44 బంతుల్లో 2 ఫోర్లతో 38) పర్వాలేదనిపించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత అండర్ 19 బౌలర్లలో ఆయుష్ మాత్రే(3/27) మూడు వికెట్లు తీయగా.. కాన్సిక్ చౌహన్(2/50) రెండు వికెట్లు పడగొట్టాడు. కిషన్ కుమార్, ఆర్ఎస్ అంబ్రిష్, ఖిలన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది.

ఇరు జట్ల మధ్య మూడో వన్డే శుక్రవారం బ్రిస్బేన్ వేదికగా జరగనుంది. అనంతరం ఇరు జట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. బ్రిస్బేన్ వేదికగానే సెప్టెంబర్ 30 నుంచి తొలి టెస్ట్, అక్టోబర్ 7 నుంచి మకే వేదికగా రెండో టెస్ట్ జరగనుంది.


# సాయిపల్లవికి కలైమామణి పురస్కారం



తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఏస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పన బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.

## నేడు విడుదలవుతున్న
# పవన్ ఓజీ


పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యధాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.



# నాగ్ వందో సినిమాపై సర్వత్రా చర్చ

### తమిళ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వంలో అంటూ చక్కర్లు

ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగ్ ఇటీ-వలే కూలీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన విషయం తెలిసిందే. ఇక నాగార్జున కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై కొత్త అప్‌డేట్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని మూవీ లవర్స్‌తోపాటు- అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి కోసం నాగ్ వందో సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు కార్తీక్ డైరెక్ట్ చేయబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఫిక్స్ అయినట్టు- సమాచారం. రాబోయే రోజుల్లో నాగ్ 100 సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలపై స్పష్టత రానుంది. యూనిక్ స్టోరీ -టె-ల్లింగ్, థ్రిల్లింగ్ కథనాలతో తనదైన మార్క్ చూపించే రా కార్తీక్ నాగార్జున కెరీర్ మైల్‌స్టోన్ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ రా కార్తీక్ నాగ్ కోసం ఎలాంటి కథను సిద్ధం చేశాడు. కూలీలో తొలిసారి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించిన నాగార్జున మరి రా కార్తీక్‌తో ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది అందరిలో ఉత్కంఠ నెలకొంది.



# క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న సమంత


సమంత రూత్ ప్రభు.. 'ఏమాయ చేసావే' సినిమాతో అందర్నీ మాయ చేసి పడేసింది. ఈ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చిన మొదటి సినిమాతోనే టాలీవుడ్ లో ఎంతో మంచి పేరు సంపాదించింది.. అలా వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకొని అద్భుతమైన నటిగా పేరు తెచ్చుకోవడమే కాదు ఇండస్ట్రీలో ఉండే బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్ళింది. అలా అక్కినేని వంటి బడా ఫ్యామిలీలోకి కోడలుగా వెళ్లాక సమంత పేరు ప్రఖ్యాతలు మరింత పెరిగాయి. నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత కూడా సినిమాల్లో రాణించిన సమంత పెళ్లైన నాలుగేళ్లకు ఏమైందో ఏమో కానీ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చి విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత సినీ కెరీర్ చాలా వరకు నష్టపోయింది. అదే సమయంలో మయోసైటిస్ వ్యాధి ఆమె జీవితాన్ని తలకిందులు చేసింది. ఈ వ్యాధి వల్ల చాలా సంవత్సరాలు ఇండస్ట్రీకి దూరమైంది కూడా. అప్పుడప్పుడు సినిమాలతో పలకరించినప్పటికీ ఆ సినిమాలు ఆకట్టుకోలేదు. ఇదిలా ఉంటే వ్యాధి నుండి బయటపడ్డ సమంత మళ్ళీ తన అందంపై కాన్సంట్రేషన్ చేసింది. ఎప్పుడు జిమ్ లోనే గడుపుతూ మునపటి రూపాన్ని తెచ్చుకునేందుకు తెగ కష్టపడుతుంది. అటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటూ తన గ్లామర్ ఫోటోలు అలాగే తాను ప్రమోట్ చేసే ఉత్పత్తులకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా సమంత తనకి సంబంధించిన కొన్ని క్యూట్ ఫొటోస్ ని సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోస్ లో సమంత క్యూట్ లుక్ కి చాలా మంది ఫిదా అవుతున్నారు.



# సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

### శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన

ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463